నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
సోమవారం | మార్చి 31, 2025 | www.navatelangana.com

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-నకిరేకల్



రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మమ్మద్ యూసుఫ్, జానీ, రియాజ్, సర్వర్, మాజిద్, నిజాముద్దీన్, హఫీజ్,రషీద్ మౌలానా, ఇబ్రహీం, యూసుఫ్, జానిపాషా, జావిద్, అమీర్, జాకీర్, పందిరి సతీష్, చనగోని రాజశేఖర్‌గౌడ్, నల్లగొండ మహేష్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు వంటేపాక యాదగిరి, ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ నాయకులు ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-చండూరు



సీఎం రేవంత్‌రెడ్డి హుజూర్నగర్ పర్యటనలో భాగంగా మండలంలోని బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తుగా ఆదివారం అరెస్టు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు పనస లింగస్వామిగౌడ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందన్నారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు చొప్పరి వెంకన్న, గణేష్,శేఖర్ తదితరులు ఉన్నారు.

భూపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉగాది వేడుకలు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో విశ్వాసునామ ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉగాది పచ్చడి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమల మానస వేణు సంగీత విభావరి కార్యక్రమం, బాలు మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్యం, ఆహూతులను అలరించింది. అనంతరం తెలుగుభాషా సాహిత్యంపై, విశేష కృషి చేసిన కవులకు కళాకారులకు. ఉగాది పురస్కారాలను అందజేశారు. పురస్కారాలు అందుకున్న వారు సాగర్ల సత్తయ్య, లింగమూర్తి, బత్తుల రామకృష్ణ, దాసోజు జ్ఞానేశ్వర్, కనకటి రామకృష్ణ, రావిరాల అంజయ్య కోమటి మధుసూదన్ శాస్త్రీయ సంగీతవిభాగంలో తిరుమల మానస వేణు, ప్రముఖ తబలా కళాకారులు జయప్రకాష్, కీబోర్డ్ ప్లేయర్ లక్ష్మీ నారాయణ, శాస్త్రీయ నృత్య శిక్షకులు బాలుమాస్టర్‌లకు విశ్వాసు నామ ఉగాది పురస్కారాలు అందజేయడంతో పాటు శాలువాలు,



పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వాసు నామ సంవత్సరంలో తెలుగు వారందరికీ మంచి జరగాలని, భగవంతుడు వారందరికీ ఆయు రారోగ్యాలు కలిగించాలని కోరుకున్నారు. నల్లగొండ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మెన్ కటికం సత్తయ్య గౌడ్, నల్లగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్లు చీర పంకజ్ యాదవ్,బొర్ర సుధాకర్, జె వెంకటేశ్వర్లు,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, సింగం రామ్మోహన్, బక్కపిచ్చయ్య కంచనపల్లి రవీందర్‌రావు, కొండూరు సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మెన్లు వంగాల సహదేవరెడ్డి దోటి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కరీం పాషా,బొజ్జ వెంకన్న, లొడంగి గోవర్ధన్, పార్టీ పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి నల్గొండ కనగల్ మండల అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, దేప వెంకట్ రెడ్డి, అయితగోని యాదయ్య, సింగం లక్ష్మీ, మాజీ కౌన్సిలర్లు మారగోని గణేష్,రావుల శ్రీనివాస్‌రెడ్డి, మెరుగుగోపి, మాజీ ఎంపీటీసీలు పోగాకు గట్టయ్య, ఊట్కూరు సందీప్‌రెడ్డి, మాజీ సర్పంచులు గుండెబోయిన జంగయ్య, కోట్ల జయపాల్‌రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు కందుల లక్ష్మయ్య, కౌకూరి వీరాచారి, సూర మహేష్, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా

ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

నవతెలంగాణ-నాగర్జునసాగర్



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీకి చెందిన యువజన కాంగ్రెస్ కార్యకర్త రోషన్ శనివారం జరిగిన బైక్ ప్రమాదంలో కాలు విరగడంతో మిర్యాలగూడ అపోలో రీచ్ హాస్పిటల్‌లో ఆపరేషన్ నిమిత్తం జాయిన్ అయిన విషయం తెలుసుకొని నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి ఆసుపత్రిని సందర్శించి పరామర్శించారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ఆదివారం మిర్యాలగూడలోని అపోలో రీచ్ హాస్పిటల్‌లో రోషన్‌ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు..అపోలో రీచ్ డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. కష్టకాలంలో కాంగ్రెస్‌ని నమ్ముకుని తన వెంట నడిచిన కార్యకర్తలకి జానారెడ్డి కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఆయన వెంట మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, అనుముల మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ కాసిం, శివ తదితరులు పాల్గొన్నారు.

తీపి చేదు సమ్మేళనమే.. ఉగాది

నవతెలంగాణ-నకిరేకల్



తీపి చేదు సమ్మేళనమే ఉగాది అని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం స్వగృహంలో ఉగాది పండుగ పచ్చడి వేడుక నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరం రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీరు, తాగునీరు, పచ్చని పంటలతో తెలంగాణలో నిత్యవసంతం నెలకొన్నదన్నారు. వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా అనుబంధరంగాలు, వృత్తులు బలపడి వ్యవస్థ పరిపుష్టమైందన్నారు. తెలంగాణ సాధించిన ప్రగతిదేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. దినదినాభివృద్ధి సాధిస్తూ దేశంలో అగ్రగామిగా వెలుగొందుతున్న తెలంగాణ విశ్వావసు సంవత్సరంలో మరింత ప్రగతి సాధించాలని, అన్నివర్గాల ప్రజలు సుఖ సంతోషాలు, ఆనందోత్సాహాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు ఎమ్మెల్యేను కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

మర్రిగూడ: మండలకేంద్రంలో ఆదివారం తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ పురస్కరించుకొని మండల కేంద్రానికి చెందిన యువజన నాయకులు చెరుకు శ్రీరామ్‌గౌడ్ ఆధ్వర్యంలో షడ్రుచుల ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని పచ్చడిని స్వీకరించి పరస్పరం ఒకరికొకరు విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,మండల ప్రజలు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: మహాత్మా గాంధీ యూనివర్సిటీ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -4 ఆధ్వర్యంలో మూడవ రోజులో భాగంగా అన్నెపర్తి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోని సరస్వతీదేవి ఆలయాన్ని శుభ్రపరిచి ప్రతేక పూజలు నిర్వహించి , అమ్మవారికి చీరను సమర్పించారు.తదనంతరం ఉగాది పచ్చడి పిండివంటలు చేసుకొని గ్రామపెద్దలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం గ్రామంలోని ఆంజనేయ స్వామి వారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బొడ్డు వీరాస్వామి,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, మిర్యాలగూడ డివిజన్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం స్థానిక టీచర్స్ భవన్‌లో ఆదివారం అత్యంత సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాసచారి మాట్లాడుతూ. సామాజిక స్పృహ ఉన్న సంఘంగా అన్ని మతాలను వారి ఆచార సంప్రదాయాలను గౌరవిస్తుందని అన్నారు. మత సామరస్యం పెంపొందించే కార్యక్రమాలను తమ సంఘం నిర్వహిస్తుందని అందులో భాగంగా ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం, ఇఫ్తార్ విందు కార్యక్రమం తమ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, చిన వెంకన్న, వేదశ్రీ సీనియర్ నాయకులు జగదీష్ చంద్ర రమణారెడ్డి కేశవులు, జిహెచ్ఎం,మంగ్యా నాయక్,కర్నాకరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మండల బాధ్యులు కోడిరెక్క జయరాజు, నెహ్రూ, రజియా, పులి సత్యనారాయణ, ఉస్మాన్‌అలీ,మధు, అంజయ్య, శ్యామ్, కోట్య,పండిత రెడ్డి. వెంకట రెడ్డి. తదితర యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్ణచికెన్ మార్కెట్ ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో హౌసింగ్ బోర్డ్ మెయిన్ రోడ్‌లో పూర్ణ చికెన్ మార్కెట్‌ను శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన శుభ్రత మైన చికెన్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు మాజీకౌన్సిలర్లు మాజీ సర్పంచులు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్ పాల్గొన్నారు.

పార్వతీ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం

నవతెలంగాణ-నకిరేకల్

నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పార్వతీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం విశ్వావసునామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం దేవాలయ ప్రాంగణంలో దేవాలయ అర్చకులు వావిలాల రామ లింగయ్య శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదగోని కవిత రామలింగయ్య గౌడ్, మాజీ సర్పంచులు భూపతి మంగమ్మ వెంకన్నగౌడ్, షేక్ ఇంతియాజ్ అహ్మద్, నాయకులు మాధగోని సైదులు గౌడ్, గుండాల సైదులుగౌడ్, కొండ్రెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, గుండ్లపల్లి సైదులు, విశ్రాంత ఉపాధ్యాయులు నల్లబోతుల కిష్టయ్య, బొక్కు లింగారెడ్డి, భూపతి రఘుపతిగౌడ్, బొడ్డు రమేష్ యాదవ్ పాల్గొన్నారు.



చదువుతో ఉన్నతస్థితి సాధ్యం

డాక్టర్ వల్లూరి మురళీకృష్ణ, చిట్టి ప్రోలు యాదగిరి

నవతెలంగాణ-నిడమనూరు



చదువుతో మాత్రమే ఉన్నత స్థితి, కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందని హెడ్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ వల్లూరి మురళీకృష్ణ, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి అన్నారు. ఆదివారం మండల పరిధిలో ని బంకాపురం గ్రామంలో అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో డాక్టర్ మురళీకృష్ణ సౌజన్యంతో ఏర్పాటుచేసిన రూ.2లక్షల 50వేల వ్యయం గల జిమ్ పరికరాలు, జారుడుబండను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ఈ స్థితికి వచ్చామని ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి విద్యార్థుల సంక్షేమానికి ఎంతైనా ఖర్చు చేయటానికి సిద్ధంగా ఉన్నానని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఫౌండేషన్‌కు చిట్టిప్రోలు యాదగిరి లక్షల రూపాయల సహాయాన్ని అందించగా, డాక్టర్ మురళీకృష్ణ గ్రామానికి ఫ్రీజర్ ఇస్తానని హామీ ఇచ్చారు. పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ ను అభినందించారు. అనంతరం షటిల్ ,వాలీబాల్ కోర్టులను ప్రారంభించి ఆటలు ఆడి ఉత్సాహపరిచారు. జిమ్ము పరికరాలను వాడి యువకులను ఆనందపరిచారు. చిన్నారులు జారుడుబండకు విశేషంగా ఆకర్షితులవుతున్నారు. కార్యక్రమంలో అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ, గ్రామ పెద్దలు ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, రాయపాటి పేరయ్య పాంపాటి యాదగిరి, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కుక్కడపు రమేష్, గుండం రాజు వెంకటేశ్వరరావు, హెచ్ఎం రామారావు, సుధేశ్వరరావు, గుండా లింగయ్య, బండారు రామయ్య, బొంగరాల శ్రీనివాస్, సత్యనారాయణ, నరేష్, శ్రీనివాసరావు, రాంబాబు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలి

- టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న

నవతెలంగాణ-చండూరు

జర్నలిస్టులు తమ సమస్యల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ సంఘం నాయకులు ఆదివారం చండూరులో ఆయన్ను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ పంచాంగం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఒకరికొకరు పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి అంత ఐక్యమత్యంగా పనిచేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గం అధ్యక్షుడు ఎరుకలవంశీకృష్ణ, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సంగెపుమల్లేష్, కోశాధికారి సంగెపు మల్లికార్జున్, సహాయకార్యదర్శి కర్నాటి వెంకటేశం, గంట శ్రీను, మాదగోనిశ్రీను, ఆడెపుశంకర్, పోకూరి జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెన్స్ క్లబ్ ప్రారంభం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్గొండ జిల్లాకేంద్రంలో ఆదివారం ఎల్పేటీ మార్కెట్‌లో షాప్ నెంబర్-38 గల గుం డెబోయిన



యాదయ్య ప్రారంభించి మాట్లాడారు కస్టమర్లకు 12 ఏండ్లుపైబడిన వారికి నాణ్యమైన, చౌక ధరలకు ఫ్యాషన్, సాంప్రదాయ దుస్తులు లభించునని, ఈ అవకాశాన్ని కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్, మౌనిక, నాగేంద్ర చారి, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

మాజీ కౌన్సిలర్ హీరే కార్ రమేష్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ హీరే కార్ రమేష్ అన్నారు. మార్చి 30 ఉగాది పర్వదినం సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మట్టపల్లి గ్రామానికి వస్తు న్నటువంటి తెలంగాణ ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా నందికొండ మున్సిపాలిటీలోని బీఆర్ఎస్‌నాయకులను ఆదివారం ముందస్తుగా అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు ఇలాంటి అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అరెస్టులతో భయపడేది లేదని అన్నారు. 2009 నుండి 2014 వరకు మమ్మల్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులు,అక్రమ కేసులతో నానా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. అయినా కానీ భయపడకుండా తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడ్డామని ఆయన



అన్నారు. మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్ళీ అదే పద్ధతిని కొనసాగిస్తుందని మండిపడ్డారు.కెసిఆర్ ప్రభుత్వం వచ్చేవరకు ప్రజల తరఫున ఎలాంటి ఉద్యమాలు చేయడానికి అయినా నందికొండ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ సిద్ధంగా ఉంటుందని అన్నారు. అరెస్ట్ కాబడిన వారిలో కాంపల్లి రామస్వామి పిట్ట సైదులు ఉన్నారు.

దైద రవీందర్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నకిరేకల్

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఐశ్వర్య సాయి మందిరంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వెలుగొందాలని ఆకాంక్షించారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

వేసవిలో దాహార్తిని తీర్చడం అభినందనీయం

నవతెలంగాణ-నకిరేకల్



వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం నకిరేకల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక మెయిన్‌సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రజిత శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదె సత్యనారాయణకు డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-హాలియా

ప్రముఖ అధ్యాపకులు, పోటీ పరీక్షల నిపుణులు, తెలుగు అకాడమీ పుస్తక రచయిత ఆదె సత్యనారాయణకు గౌరవ డాక్టరేట్ లభించింది. తమిళనాడు రాష్ట్రంలోని హొసూరులో శనివారం ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ విద్యా రంగంలో వారు చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. ఈ గౌరవ డాక్టరేట్‌ను ప్రముఖుల చేతుల మీదుగా వారు హొసూరులో జరిగిన ప్రధానోత్సవ కార్యక్రమంలో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో తాను చేస్తున్న సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అభ్యర్థులకు టీ షర్ట్ మన టీవీ ద్వారా వీడియో పాఠ్యాంశాల బోధనలోను ఉభయ తెలుగు రాష్ట్రాల తెలుగు అకాడమీల ద్వారా జనరల్ సైన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలలో ఇరుమాధ్యమాలలో ప్రామాణిక పుస్తకాల రూపకల్పనలో భాగస్వామ్యం



వహిస్తున్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా వీరు ఎస్సీ, బీసీ స్టడీ సర్కిళ్ళ ద్వారా జనరల్ సైన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫిజికల్ సైన్స్ కంటెంట్, మెథడాలజీ అంశాలను బోధిస్తున్నారు. ప్రస్తుతం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ సంస్థలకు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న ఎంసెట్ శిక్షణ తరగతులలో భౌతికశాస్త్ర పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. కార్యక్రమంలో డాక్టర్ కే ఏ మనోకరన్, డాక్టర్ కరాటే ఏపీ శ్రీనాథ్, శ్రీశ్రీశ్రీ ఆదిత్య స్వామీజీ, డాక్టర్ ఎస్ గుణశేఖరన్, డాక్టర్ డి దేవ సింగమని, డాక్టర్ ఎస్ రవిచంద్రన్, జామేస్, డాక్టర్ అరుణ్ చిన్న దొరై, స్మిత ఎం తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో రంజాన్ పం డుగను పురస్కరించుకొని



ముస్లిం మైనారిటీ, యూనిటీ ఆఫ్ ఉమ్మహ్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు ఆదివారం రంజాన్ తోఫాను అందించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని ముగించుకుని సోమవారం జరుపుకోనున్న రంజాన్ పండుగను అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్న ముఖ్య ఉద్దేశంతో పేద ముస్లిం మైనారిటీ లకు రంజాన్ తోఫాను మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బిల్డింగ్‌నందు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు సయ్యద్ షబ్బీర్(ప్రెసిడెంట్) ఎస్.కె గౌస్ (వైస్ ప్రెసిడెంట్) ఎస్.కె అజ్గర్ (సెక్రటరీ) క్యాషియర్ రహమత్ అలి, ఎండి ముజ్జు,సుభాని, ఎండి గని, అన్వర్, హమీద్, ఖాసీం, భాష, చంటి, నాగూర్, ఆర్గనైజర్లు నసీర్, షరీఫ్, ముస్లిం మైనారిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
సోమవారం | మార్చి 31, 2025 | www.navatelangana.com

వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి

నవ తెలంగాణ-సూర్యాపేట



వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి వారి మన్ననలను పొందాలని ఏబీసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. ఆదివారం స్థానిక విద్యానగర్‌లో వినాయక ఫార్మసీ షాప్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కాలయాపన చేయకుండా స్వయం శక్తితో అభివృద్ధిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్, జహీర్ ,నాయకులు నాగుల వాసు, బైరు నాగరాజు, బైరు లింగయ్య, నిర్వాహకులు రాపర్తి భాను, కార్తీక్, రేణుకా వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి రాకుండా ముందస్తు నివారణ చర్యలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



జాతీయ కుష్టు వ్యాధి నివారణలో భాగంగా పెన్‌పహాడ్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో, ప్రతి ఇంటికి, విజిట్ చేసి ఇంటిలో నివసించే ప్రతి ఒక్కరిని పరిశీలించి, శరీర భాగంలో ఎక్కడైనా స్పర్శ లేని మచ్చలను ముందస్తుగా గుర్తించి, నివారణ చర్యలు చేపట్టడం జరుగు తుందని డాక్టర్ చెప్పారు. ఇట్టి, సర్వే, మార్చి 17 నుంచి 30వ తారీకు, వరకు, ఈరోజు చివరి రోజు కనుక ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని పెనపహాడ్ మండల వైద్యఅధికారి, డాక్టర్ స్రవంతి, హెచ్ ఈ ఓ, చంద్రశేఖర్ తెలిపారు. ఇట్టి సర్వేలో సర్వేబృందం సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొంటారని తెలిపారు.

సీఎం సభ ఆద్యంతం ఉత్కంఠభరితం



- అడుగడుగునా నిఘా
- మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు, సీతక్క కోమటిరెడ్డి, స్పీకర్, మండలి చైర్మెన్ రాక
- ఇద్దరి ప్రసంగంతో సభ సమాప్తం
- 20కి పైగా పార్కింగ్‌లు
- అంచనాకు మించి వచ్చిన జనాలు
- ఉత్సాహం నింపిన సీఎం ప్రసంగం

నవతెలంగాణ-మఠంపల్లి

హుజూర్నగర్‌లో సన్న బియ్యం పథకం ప్రారంభించడానికి ఆదివారం వచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సభ ఆద్యతం ఉత్కఠభరితంగా సాగింది. అడుగడుగునా పోలీసు నిఘా ఏర్పాటు చేశారు. సభ ప్రారంభం కాకముందే వీఐపీ గ్యాలరీకి వెళ్లేదారిలో కిక్కిరిసిన జనాలతో స్వల్ప తోకలాడు జరిగింది. చివరికి పోలీసులు చేతులెత్తి ఏడంతో వందలాదిమంది ఒక్కసారిగా విఐపి గాలరీలకు దూసుకు రావడంతో వెనకాల ఉన్న జనానికి తీవ్ర అంతరాయం కలిగించారు. వాటర్ బాటిళ్లు మజ్జిగ ప్యాకెట్లు ముందున్న జనాల మీదికి విసిరేసి కూర్చోవాలని పదే, పదే మొత్తుకోవటం కనిపించింది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు ఎంపీలు, ఎమ్మెల్సీలు హాజరైనారు. ముందుగా రామస్వామి గట్టు వద్ద నిర్మించిన ఇందిరమ్మ కాలనీ ఇళ్లను పరిశీలించి, సభ వేదిక వద్దకు చేరుకున్నారు. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ముందుగా సన్న బియ్యం పథకాన్ని వివరించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లు మాత్రమే మాట్లాడారు. అంచనాకు మించి జనం రావడంతో ఉత్తం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఆనందోత్సవాలను వెలిబుచ్చారు. సభా ప్రాంగణానికి వెళ్లే రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి. ముఖ్యమంత్రి ప్రసంగం అయ్యేవరకు జనం కేరింతలతో జేజేలు కొట్టారు. ముఖ్యమంత్రి తన సహజ ధోరణిలో తెలంగాణ గడ్డ గురించి,సాయుధ పోరాటం గురించి కొమరం భీమ్,భీమ్ రెడ్డి నరసింహారెడ్డి,రావి నారాయణరెడ్డి, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం, ధర్మ బిక్షం వంటి పోరాటయోధుల పేర్లు ఉచ్చరిస్తుంటే జనాల నుండి విశేష స్పందన వచ్చింది. ముఖ్యమంత్రి ప్రసంగం సభికులలో ఉత్సాహాన్ని నింపింది. ముఖ్యమంత్రి ప్రసంగం చివరలో ఉత్తమ్, కోమటిరెడ్డి, బీఎల్ఆర్‌లు తమ నియోజకవర్గాల్లో పనుల గురించి అడగాగా చమత్కారంగా మీరు చెప్పిన పనులన్నీ చేయక తప్పదు గా అని చమత్కారంగా మాట్లాడడంతో,సభికులంతా గొల్లున నవ్వించారు.వారం రోజులుగా పోలీసు, రెవెన్యూ అధికారులు అవిశ్రాంతం శ్రమించి నూతన రహదారులు ఏర్పాటు చేశారు. ముని పెన్నడూ లేనివిధంగా అధికారిక కార్యక్రమం కావటంతో ముఖ్యమంత్రి పర్యటన ప్రతిష్టాత్మంగా తీసుకొని 21 పైగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి వాహనాలను ఎక్కడ నియంత్రించారు.ఎటువంటి సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నడుమ సభ సజావుగా పూర్తిచేసి అన్ని శాఖల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.సీఎం మాట్లాడిన వెంటనే అందరూ వేదిక దిగి సమీపంలో ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి అక్కడ నుండి రోడ్డు మార్గంలో హైదరాబాద్ బయలుదేరారు. సభలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి, పౌరసరఫరాల ముఖ్య కార్యదర్శి చౌహాన్,ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, మల్లు రవి,చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యేలు నలమాలమాద పద్మావతి రెడ్డి, వేముల వీరేశం,బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ రెడ్డి,మందుల సామేలు,బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి,బాలు నాయక్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, తన్నీరు మల్లికార్జున్ రావు,ఈదుపుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ రెడ్డి,వంగవీటి రామారావు, ఎరగని నాగన్న తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ నరసింహ తమ సిబ్బందితో వారం రోజులు హుజూర్నగర్ లో ఉండి పనులన్నీ పర్యవేక్షించారు. సభకు 1500 మంది పైగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



అన్ని మతాలను సమానంగా గౌరవించుకోవాలి

- మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



భారతదేశంలో సర్వమత సమ్మేళనం అని ఇందులో ఉన్న అన్ని వర్గాల ప్రజలు, మతాల సంస్కృతి సాంప్రదాయాలను అందరూ గౌరవించుకోవాలని, ప్రేమించాలని, స్వాగతించాలని, మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని సోలిపేట గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా శనివారం గ్రామంలో గల పేద ముస్లిములకు తన సొంత ఖర్చులతో ఆయన రంజాన్ తోఫా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, ముస్లింలకు అన్ని రంగాలలో మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు.గ్రామంలో ముస్లింలకు , రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని తెలియజేశారు.రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ పండుగ అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని,అందరూ సామరస్యంగా,సుఖ సంతోషాలతో రంజాన్ పండుగ జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కందుల కుశలవరెడ్డి, గోగి రెడ్డి వెంకటరెడ్డి, సూరం మోహన్ రెడ్డి, పావురాల నాగేశ్వరరావు, ఎలగందుల పిచ్చయ్య, ముస్లిం సోదర కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సామాజిక న్యాయం గెలిచింది

- మహనీయుల విగ్రహాలకు నివాళులర్పించిన బార్ నూతన అధ్యక్షులు కొంపెల్లి లింగయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

హోరాహోరీగా సాగిన సూర్యాపేట బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సామాజిక న్యాయం గెలిచిందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొంపెల్లి లింగయ్య అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన ఆయన సీనియర్ న్యాయవాదులతో కలసి ఆదివారం పట్టణంలోని మహనీయులు జ్యోతిరావు పూలే, మాత్మ గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఆయా పదవులకు అన్ని వర్గాలకు చెందిన అభ్యర్థులు విజేతలుగా నిలిచారని దీంతో సామాజిక న్యాయం గెలిచిందన్నారు. బడుగు బలహీన వర్గానికి చెందిన తనను ఆదరించి అధ్యక్షుడిగా గెలిపించిన న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి తమ గెలుపులో ప్రధాన భూమిక పోషించారన్నారు. జగదీష్ రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో కోర్టుకు 8 ఎకరాల స్థలాన్ని అందించడమే కాకుండా కోర్టులో వివిధ అభివృద్ధి పనులకు సహకరించడం తమ ఎన్నికకు ఎంతో ఉపకరించిందన్నారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని వారి సమస్యల పరిష్కారానికి సీనియర్ న్యాయవాదుల సహకారంతో శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నల్లగుంట్ల అయోధ్య, గొండ్రాల అశోక్, తల్లమల్ల హసేన్, జె.సి మౌళి, మీసాల శ్రీనివాస్, అనుములపురి సైదులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

- తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రంలో ఉగాది పండుగ ప్రజల జీవితాలలో ఆరోగ్యాన్ని అభివృద్ధి, ఆనందాన్ని నింపుతూ వారి జీవితాల్లో వెలుగులు నింపాలని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం స్థానిక బొడ్రాయి బజార్‌లోని వేదాంత భజన మందిరంలో జరిగిన ఉగాది ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర రావు ,కమిటీ సభ్యులు రమేష్ రెడ్డి కి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు ధరూరి సింగరాచార్యులు పూజలు నిర్వహించారు. అనంతరం రమేష్ రెడ్డి ఉగాది పచ్చడి స్వీకరించారు.అనంతరం ఆయన సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు శ్రీ విశ్వాసునామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీను, మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్ననిమ్మల వెంకన్న,జ్యోతి కరుణాకర్, తండు శ్రీను గౌడ్,ఫారూక్, యాట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-మఠంపల్లి

హుజూర్నగర్‌లో ఆదివారం సాయంత్రం జరగబోయే ముఖ్యమంత్రి సభను అడ్డుకుంటారని ఉద్దేశంతో ముందస్తుగానే ప్రతిపక్ష పార్టీలకు చెందిన బీఆర్ఎస్, సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్, బీజేపీ తదితర పార్టీల నేతలను,ఆశ ఇతర సంఘాల వారిని ఉదయం ఐదు గంటలకే అరెస్టులు చేశారు. హుజూర్నగర్, కోదాడ, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో అరెస్టులు చేశారు. అరెస్ట్ అయిన పలువురు నేతలు మాట్లాడుతూ తమ పార్టీ ముఖ్యమంత్రి సభను అడ్డుకుంటామని ఎక్కడ ప్రకటించలేదని, అరెస్టులు చేయటంఏమిటని ప్రశ్నించారు. పండగపూట అరెస్టు లేనిదని, ఇది సరైన చర్య కాదని అరెస్టులు ఖండిస్తున్నామన్నారు. స్టేషన్ వచ్చిన వారందరిని బైండోవర్ చేశారు.



సీఎం సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-చిలుకూరు

సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం భారీ ఎత్తున తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా సన్న బియ్యం పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. సన్న బియ్యం ఇవ్వడం వలన పేద ప్రజలకు ఆసరాగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సంతోషిమాత దేవాలయంలో మరిన్ని సేవలందిస్తాం

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో 1995లో ప్రతిష్ట అయిన సంతోషిమాత అమ్మవారు భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ నీరాజనాలు అందుకుంటుందని శ్రీ సంతోషి మాత దేవాలయ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ అన్నారు. ఆదివారం నూతన సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని స్థానిక దేవాలయంలో నూతన దస్త్ర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సంతోషిమాత దేవాలయాన్ని భక్తుల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తూ సేవలు అందిస్తామని తెలిపారు. సూర్యాపేట నుండి కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి కూడా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటూ తరిస్తున్నారని పేర్కొన్నారు. అంతకుముందు దేవాలయ ప్రధాన అర్చకులు శివరామకృష్ణ శర్మ, సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయం అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త, కోశాధికారి పాలవరపు రామమూర్తి, అకౌంట్స్ నిర్వాహకులు కొత్త మల్లికార్జున్, కమిటీ పబ్బా ప్రకాశరావు, బెలిదే అశోక్, బోనగిరి విజయకుమార్, తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మణపల్లి సంతోష్ కుమార్, బ్రాహ్మణపల్లి దేవి దత్తు, గోపారపు రాజు, మహంకాళి ఉపేందర్ ,చింతా వెంకన్న, బచ్చు పురుషోత్తం, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



బండి సంజయ్ వ్యాఖ్యలపై సీతక్క ఫైర్

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలపై రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క ఘాటుగా స్పందించారు. హుజూర్‌నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యే సన్నబియ్యం ప్రారంభ సభలో పాల్గొనటానికి ఆమె వెళ్తూ మార్గమధ్యలో సోమవారం స్థానిక తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల్లో సన్నబియ్యం ఇవ్వాలని ఆలోచన ఎందుకు రాలేదో బండి సంజయ్ చెప్పాలని ఆమె ప్రశ్నించారు. తెలంగాణలో నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలన్న బండి సంజయ్ బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలన్నారు.పదేళ్లుగా బిజెపి కి అధికారం ఇస్తే గ్రామాల్లోకి అక్షింతలు వచ్చాయి తప్ప అభివృద్ధి రాలేదని సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ పదేళ్లలో బిజెపి ప్రభుత్వం ఏం చేసిందో చెప్పుకోవడానికి లేక మతం పేరుతో దేవుని పేరుతో ప్రజల మధ్య ఐక్యతను చెడగొట్టాలని చూస్తున్నదని ఆరోపించారు. కరప్షన్‌కు బ్రాండ్ అంబాసిడర్ బిజెపి ప్రభుత్వమేనని ప్రధాని అంబానీలకు పేదల సంపదను దోచిపెట్టి బిజెపి నాయకులు వాటాలు తీసుకుంటున్నారని సీతక్క విమర్శించారు.2013లో ఆహార భద్రత చట్టాన్ని తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. బండి సంజయ్ కు గుర్తింపు సమస్య ఉందని కాంగ్రెస్ పార్టీని తిడితేనే ఆయన కు గుర్తింపు వస్తుందని ఆమె ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని బీజేపీ చూస్తుందని మండిపడ్డారు. ప్రజలకు తినడానికి తిండి లేని రోజుల నుండి ఈరోజు సన్నబియ్యం ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం నుండి పన్నుల రూపంలో ఒక రూపాయి పంపిస్తే 48 పైసలే తిరిగి వస్తున్నాయని మరి కేంద్ర ప్రభుత్వం పథకాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోలు పెడతారా! అని ఆమె తిరిగి ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఆమెకు నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు ఈద్ ఉల్ ఫితర్



నవతెలంగాణ-సూర్యాపేట.

శుభప్రద, పుణ్యఫలాల పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల ఉపవాస దీక్షలు ముగిశాయి.ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించడంతో ముస్లింలు తమ ఉపవాస దీక్షలను విరమించారు. నెల రోజుల ఉపవాస దీక్షలు, నమాజులు, తరావి నమాజులతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.సోమవారం జిల్లా వ్యాప్తంగా ముస్లింలు ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) ను ఘనంగా జరుపుకోనున్నారు. ప్రత్యేక నమాజుల కోసం జిల్లాలోని 250 మజీదులు 70 ఈద్గాల వద్ద అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

తక్బీర్ పట్టించాలి..

ఈద్ నమాజ్ కోసం ఈద్గాకు వెళ్లేటప్పుడు అల్లాహు అక్బర్- అల్లాహు అక్బర్, లాయి లా హా ఇల్లల్లాహు వల్లాహు, వల్లాహు అక్బర్- అల్లాహు అక్బర్ వల్లీల్లా హిల్ హాందు అని తక్బీర్ ను తప్పసరిగా పఠించాలి. అంతేకాక ఈద్గాకు వెళ్లేటప్పుడు ఒక దారిన వెళ్లి వచ్చేటప్పుడు మరో దారిలో రావడం ఉత్తమం.అది కూడా కాలి నడకన వెళ్లి రావడం అధిక పుణ్యం లభిస్తుంది. పురుషులతో పాటు పిల్లలు ఈద్గాకు వెళ్ళి ఈద్ నమాజ్ లో పాల్గొనడం సున్నతని మతపెద్దలు పేర్కొంటున్నారు.

ఈదుల్ఫితర్ నమాజ్ ప్రత్యేకం..

మిగతా రోజుల కంటే ఈదుల్ ఫితర్ నమాజ్ ప్రత్యేక సమయంలో చేస్తారు. సూర్యుడు ఉదయించిన రెండు ,మూడు గంటల తర్వాత నమాజ్ను ప్రారంభిస్తారు. ఈదుల్ఫితర్ నమాజ్ కు ముందుగానీ తర్వాతగానీ ఎలాంటి సున్నత్ నమాజులు చేయరాదు. ఇమాం ఈదు ఉల్ పీతర్ నియమాలు వివరిస్తారు. నమాజు అనంతరం ఖుదుబా పఠిస్తారు.

పాటించాల్సిన నియమాలు..

ఫిత్రా దానము నమాజ్ కంటే ముందే చెల్లించాలి. అనంతరం ఈద్గాకు వెళ్లాలి. పండగ రోజు కొత్త బట్టలు లేదా ఉన్న వాటిలో మంచి దుస్తులు ధరించాలి. నమాజ్ కంటే ముందు ఏదైనా షీరు?ర్మా (సేమ్యా) లేదా తీపి పదార్థం తిని బయల్దేరడం అనేది మహమ్మద్ ప్రవక్త (స.అ.స) కాలం నుండి సంప్రదాయంగా వస్తుంది. నమాజ్ కోసం అజాన్, అఖమతు ఉండదని నమాజ్ కంటే ముందే ఈద్గాకు చేరుకోవాల్సి ఉంటుంది .పండగ నమాజ్ కు వెళ్లలేని వృద్ధులు , ఏదేని కారణం చేత ఈద్గాకు వెళ్లకపోయినా వారు ఒంటరిగానే రెండు రకాతుల నమాజు చేసుకోవాలి. ఒకవేళ వర్షం కురిసినట్లయితే మజీదులలో నమాజ్ చేయవచ్చు. పండగ రోజు ఉపవాసం(రోజా) నిషిద్ధమని మతపెద్దలు పేర్కొంటున్నారు .నమాజు పూర్తయిన తర్వాత పరస్పరం ఒకరి నొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం అనవాయితీగా వస్తుంది.



ప్రవక్త సూచనలు

విజ్ఞాన అన్వేషణలో ఎంత దూరమైనా వెళ్లండి భూమి చివరి కైనా వెళ్ళండి కానీ జ్ఞానాన్ని ఆర్జించండని ప్రవక్త చెప్పడం జరిగింది. మీరు చెడును చూస్తే చేతితో ఆపండి అదికాకపోతే నోటితో ఆపండి అది వీలు కాకపోతే మనస్సులోనే అసహ్యించు కొవాలని ప్రవక్త సూచిస్తున్నారు. అదే విధంగా ఈర్ష్యకు దూరంగా ఉండాలని నిప్పు కట్టెలను కాల్చినట్లు ఈర్ష్యా సత్కార్యాలను భస్మీపటలం చేస్తుందని పేర్కొన్నారు. హింసా దౌర్జన్యాలు పరిష్కార మార్గాలు కానే కావని ప్రగతికి మన ఉనికికి ప్రమాదాలని హెచ్చరించారు. మంచికి దైవభక్తికి సంబంధించిన పనుల్లో అందరితో సహకరించాలని పాప కార్యాల్లో అత్యాచారాల్లో సహకరించవద్దని సూచించారు.

జిల్లాలో ఏర్పాట్లు పూర్తి

రంజాన్ పండుగ సందర్భంగా జిల్లాలోని పలుచోట్ల మజీద్లు, ఈద్గాలను అలంకరించారు. జిల్లాలో దాదాపుగా రెండొందలకు పైగా మసీదులు ఉన్నాయి .అదే విధంగా ఈద్గాలు కూడా 70 కు పైగా ఉంటాయి .ముస్లింలు పండుగను ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు. ప్రార్థనల్లో ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొనున్నారు. ఇందుకుగాను ప్రత్యేక ఏర్పాట్లను కమిటీవారు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వపరంగా అన్ని ఈద్గాలలో షామియానాలు నీటి వసతి లాంటి పలు ఏర్పాట్లను చేస్తున్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలోని జనగామ క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న ఈద్గా వద్ద మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాసు,శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో షామియానాలు, కుర్చీలు, నీటి వసతి తదితర ఏర్పాట్లను చేస్తున్నారు. ఈద్గా అన్ని హంగులతో ముస్తాబు అవుతుంది. పారిశుధ్య నిర్వహణ ,డ్యామేజ్ ఆయిన పైపులు ,నల్లాల ప్రాంతంలో కాళ్ళు చేతులు శుభ్రపర్చు కోవడానికి కొత్తగా పైపు లైన్ వేసి నల్లాలు ఏర్పాటు చేశారు. ఈద్గా కు కలర్స్ వేసి ముస్తాబు చేశారు. అదేవిధంగా త్రాగునీటి కోసం మోటార్ కు స్టాటర్ బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. కూల్ వాటర్ క్యాన్ల ద్వారా త్రాగు నీరు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలో గల రెండు ఖబ్రస్తాన్ లలో కంపచెట్లు,పిచ్చి మొక్కలు తొలిగించి శుభ్రంగా చేశారు. అదే విధంగా జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో జనగామ క్రాస్ రోడ్డు నుండి ఈద్గా వరకు పోలీసు బందోబస్తు నిర్వహించనున్నారు. వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. నేటి ఈదుల్ ఫితర్ పండుగ నమాజ్కు ఈద్గా వద్దకు అన్ని పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో ఒకరిరొకరు ఆలింగం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

రంజాన్ పవిత్ర మాసం.. అలిమ్ అత్తార్ మౌలానా

రంజాన్ పవిత్ర మాసం అని ఉపవాస దీక్షలు చేపట్టడం వల్ల ఆరోగ్యంగా ఉంటుంది. ఎంతో పుణ్యం లభిస్తుంది. మానసిక ప్రశాంతత కలుగుతుంది. ప్రార్ధన ద్వారా ఏకాగ్రత పెరుగుతుంది. పండగ పవిత్రత తెలుస్తుంది. భక్తిభావం అందడంతోపాటు నిష్టగా దీక్షలు చేస్తే కోరికలు నెరవేరుతాయి. ముప్పై రోజుల పాటు ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల పాపాలు ప్రక్షాళన కావడం తోపాటు నీతి నిజాయితీతో కూడిన జీవితాన్ని గడుపుతారు. అల్లా కూడా రంజాన్ మాసంలో భక్తులు కోరిన కోరికలను నెరవేరుస్తారు. ఎంతో పవిత్రతొ కూడిన మాసం ఆదివారం తో ముగిసింది. సోమవారం జరిగే రంజాన్ పండుగ సందర్భంగా జనగాం క్రాస్ రోడ్డు వద్ద గల ఈద్గాలో ఉదయం పది గంటలకు జరిగె ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ లో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అనంత స్వర్ణగిరిలో ఘనంగా ఉగాది వేడుకలు



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామ శివారులో ఉన్న అనంతస్వర్ణగిరి శ్రీపట్టాభి రామచంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ, ఆలయ ప్రధానఅర్చకులు బ్రహ్మ, ఉత్తరపల్లి మణికంఠచార్యులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశ్వర స్వామి ఆలయంలో సీతారామశాస్త్రి పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు లవణం ఉపేందర్, మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ బందేలరాములు, రిటైర్డ్ ఐబీఈ బొడ్డు సురేందర్‌రావు, కోట సుధాకర్, కొంపెల్లి సుదేష్, మిరియాలవెంకటయ్య, అర్చకులు గోపి, పెద్దింటి శ్రీనివాసఫణిధర్, సామజికకార్యకర్త వేములసైదులు, యాటవెంకన్న, ప్రజ్ఞాపురంసత్తయ్య చిన్నరామలింగయ్య, భక్తులు పాల్గొన్నారు.

ముస్లిములకు నిత్యావసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బీఎన్.తిమ్మాపురం గ్రామంలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులు (రంజాన్ కిట్లు) పంపిణీ చేశారు.అనంతరం ఎండి బాబా షాబీర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా ముస్లింలకు నూతన వస్త్రాలు నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఎడ్ల సత్తిరెడ్డికి మా అందరి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ దొంకేన ప్రభాకర్‌గౌడ్,మాజీ పాలసంఘం చైర్మెన్ జిన్న నర్సింహ,నకిరేకంటి బాలయ్య,దొంకేన అశోక్,వళ్ళందస్ పరమేష్,మాజీ స్కూల్ చైర్మెన్ ఉడుత మహేందర్,బిచ్చాల మైసయ్య, కైతపురం ఆంజనేయులు అంగడిచంద్రం,బిచ్చాల శేఖర్,నకిరేకంటి అశోక్ పాల్గొన్నారు.



ఆర్గానిక్ ఫ్రెష్ ఫ్రూట్ జ్యూస్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలోని సుభాష్ రోడ్డులో కందుల శివ ప్రసాద్, సాయిరాం ఏర్పాటు చేసిన ఆర్గానిక్ ఫ్రెష్‌ఫ్రూట్ జ్యూస్ సెంటర్‌ను ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం రాత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు సమయాన్ని వృధా చేయకుండా స్వయం ఉపాధి సాధనలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, నాయకులు గుత్తా నర్సింహారెడ్డి, జెల్ల వెంకటేష్, గోదాసు పృథ్వీరాజ్, కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, ఎండి అక్రమ్, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, రచ్చ లక్ష్మణ్, గంగాపురం శంకర్, కందుల శ్రీశైలం, రాహుల్, కామిటికారి సాయి, తదితరులు ఉన్నారు.



రంజాన్ ఆత్మీయతకు, మత సామరస్యానికి ప్రతీక

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ ఆత్మీయతకు మతసామరస్యానికి ప్రతీక అని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం రాత్రి ఉపవాస దీక్ష అనంతరం ముస్లిములకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు.అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో రూ.5లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్ బహదూర్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, జినుకల ప్రభాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ సమీరోద్దీన్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గుత్తా నరసింహారెడ్డి, మహమ్మద్‌రెహన్, ఉమర్ అజాజ్ ఖాన్, బషీర్ బేగ్, మహబూబ్ అలీ, జెల్ల వెంకటేష్, ఎండి అక్రమ్, ఎండి. వాహెద్, ఖదీర్, గొలుసులప్రసాద్, ఎండి.నాసర్, కొమ్ము శేఖర్,బత్తుల నవీన్, ఎండి.జానీ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో పట్టణంలోని పలు వార్డులలో ఆదివారం ఉగాది పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు.ఇంటికి మామిడి తోరణాలు కట్టి అందంగా ముస్తాబు చేశారు.భక్షాలు ఇతర పిండి వంటలు చేశారు.బంధుమిత్రులతో ఇల్లు కళకళలాడాయి.భక్షాలు, ఉగాది పచ్చడితో తయారుచేసి పలువురికి పంచారు. నూతన వస్త్రాలు ధరించి ఆలయాలను దర్శించుకున్నారు.వేద పండితులచే గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. శ్రీ రంగనాయక గోదాదేవి లక్ష్మీదేవి సహిత ఆలయంలో అర్చకులు ఆలేరు రంగన్న, శివాలయంలో వేదాటి సత్యనారాయణ శాస్త్రి, చాముండేశ్వరాలయంలో ములకల రఘుకుమార్‌శాస్త్రి 2025 ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జగత్తును సృష్టించిన రోజే ఉగాది పర్వదినంగా ఏర్పడిందని సంఘ సేవకురాలు తాళ్ల స్వర్ణలత అన్నారు. ఉగాది పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకొని ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం ఆమె మాట్లాడారు. తెలుగు ప్రజల నూతన సంవత్సరం ఉగాది అని చెప్పారు. పూర్వం సోమాకుడనే రాక్షసుడు బ్రహ్మ నిద్రిస్తున్న సమయంలో వేదాలను దొంగిలించాడని, వాటినే తిరిగి తేవడానికి శ్రీహరి మత్స్య అవతారం ఎత్తడం జరిగిందన్నారు.సోమకుడిని సంహరించి వేదాలను తిరిగి తెచ్చారని, బ్రహ్మకు అందజేశారని, పురాణాలు చెబుతున్నాయని చెప్పారు. అప్పుడే చైత్రమాస జగత్ బ్రాహ్మి స్వసర్జప్రథమే అంటూ చైత్రమాసంలో తొలిరోజైనా శుద్ధె పాడమనాడు సకల జగత్తును సృష్టించాడని, అదే యుగానికి ఆది యుగాదిగా, కాలక్రమంలో ఉగాదిగా వృద్ధిచెందినదని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళా ప్రముఖులు పాల్గొన్నారు.

లింగోజిగూడెంలో మన్‌కీ బాత్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో ఆదివారం బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నిర్వహించిన 120వ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగస్వామ్యం కావాలన్నారు. యోగా ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు.సెలవుల్లో సామాజిక సేవల్లో విద్యార్థులు పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, నాయకులు పిల్ల బుచ్చయ్య, బండారు మహేందర్‌రెడ్డి, కడారి అయిలయ్యయాదవ్, ఎడ్లమహేశ్వర్‌రెడ్డి, ఊదరి రంగయ్య, పర్నె అంజిరెడ్డి, కొండాపురం దుర్గయ్య, బాతరాజు లింగస్వామి, పర్నె శేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎర్రగోని శ్రీను, కొండాపురం దుర్గయ్య, పల్లె వెంకటరెడ్డి, దామోదర్‌రెడ్డి, బాతరాజు ప్రవీణ్, గణేశ్, పోలేపల్లి భాస్కర్, శివశంకర్ పాల్గొన్నారు.



దర్శనమిచ్చిన నెలవంక

- ముగిసిన ముస్లింల ఉపవాస దీక్షలు
- ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాట్లు చేసిన అధికారులు
- ముస్తాబైన ఈద్గాలు





నవతెలంగాణ-భువనగిరి

నెలవంక దర్శనంతో రంజాన్ పండుగ వచ్చేసింది.షవ్వాల్ మాసం నెలవంక కనిపించడంతో పుణ్యఫలాల పవిత్ర రంజాని మాసం 30 రోజుల ఉపవాస దీక్షలు ముగిశాయి. నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు కొనసాగించిన ముస్లింలు ఆదివారం దీక్షలు విరమించి సాయంత్రం 6.40 నుంచి రాత్రి 7.30 గంటల మధ్య నెలవంక దర్శనంతోనే మస్జిద్‌లలో సైరన్ లు మోగించి సోమవారం రంజాన్ పండుగను జరుపుకుంటున్నట్టు ప్రకటించారు.ఈద్-ఉల్-ఫితర్ జరుపుకోవడానికి జిల్లాలోని ఈద్గాలు, మజీదులను ముస్తాబు చేశారు.

ఈద్-ఉల్-ఫితర్ చరిత్ర..

నెల రోజులపాటు రంజాన్ దీక్షలు పాటించిన ముస్లింలు పవిత్ర మాసం అనంతరం షవ్వాల్ నెల మొదటి రోజు జరుపుకునే పండుగే ఈద్-ఉల్-ఫితర్ అంటారు. నమాజ్ చేసిన అనంతరం ఇష్రాఖ్ సమయం ప్రారంభమైన తర్వాత ఈద్-ఉల్-ఫితర్ రెండు రకాలుగా నమాజ్ చేస్తారు. అనంతరం ఒకరినొకరు ఈద్-ముబారక్ అంటూ శుభాకాంక్షలు చెప్పుకొంటారు. ధనిక, పేద అనే తేడా లేకుండా సమాజంలోని అందరూ ఒకే విధమైన దినచర్యను పాటిస్తారు. అంతా ఒకే భావన, ప్రేమాభిమానాలను చాటడానికి ఈ పండుగ ప్రముఖ పాత్ర పోషిస్తున్నది.

పిత్ర దానం..

షవ్వాల్ మాసపు మొదటి రోజు ఈద్-ఉల్-ఫితర్ పండుగ నాడు ప్రార్థనలకు ముందు పేదలకిచ్చే దానమే ఫిత్రా. అందుకే ఈ పండుగకు ఈద్-ఉల్-ఫితర్ అని పేరు వచ్చింది. షరియత్ పరిభాషలో ఫిత్రా అంటే ఉపవాసాల పాటింపులో మనిషి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా పొరపాట్లు, లోపాలు జరుగుతూనే ఉంటాయి. ఆ లోపాలు పోయేందుకు చేసేదే ఫిత్రాదానం. సమాజంలోని నిరుపేదలు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ దానం చేస్తారు. పావు తక్కువ రెండు కిలోల గోధుమల తూకానికి సరిపడా పైకాన్ని నిరుపేదలకు దానం చేయాలి. నమాజ్ కోసం ఈద్గాకు వెళ్లేటప్పుడు 'అల్లాహ్అక్బర్-అల్లాహ్ అక్బరలాయి లాహ ఇల్లాలాహు వల్లాహూ అక్బర్, అల్లాహు అక్బర్ విలిల్లాహిల్ హమ్ద్'అనే తక్బీర్‌ను పఠించాలి. ఈద్గాకు వెళ్లేటప్పుడు కాలి నడకన ఒక దారిన, వచ్చేటప్పుడు మరో దారిలో రాడం ఉత్తమం.

ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ప్రత్యేకం..

ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ కోసం ఈద్గాలు, మసీదులను ముస్తాబు చేశారు. ఫజర్ నమాజ్ అనంతరం ఇష్రాఖ్ నమాజ్ సమయం ప్రారంభమైన తర్వాత నమాజ్ చేస్తారు.నమాజ్ కోసం ఆజాన్ , ఆఖామత్ చెప్పనవసరం లేదు. ఈ నమాజ్‌కు ముందు ఎలాంటి సున్నత్ నమాజ్‌లు చేయరాదు. ఇమామ్‌లు ఈద్-ఉల్-ఫితర్ గురించి ఉపదేశించి నియమాలు వివరిస్తారు.నమాజ్ అనంతరం ఖుద్బాను పఠిస్తారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొంటారు.

పాదయాత్ర ఒక గొప్ప అనుభూతి



నవతెలంగాణ-రామన్నపేట

సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని 24 గ్రామాలలో నిర్వహించిన మండల సమగ్ర అభివృద్ధి ప్రజా చైతన్య పాదయాత్ర నాకు ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని పాదయాత్ర బృందం సభ్యుడు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కందుల హనుమంతు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని విలేకర్లతో మాట్లాడుతూ పార్టీలో అనేక ఏండ్లుగా సభ్యునిగా కొనసాగుతూ ప్రజా ఉద్యమాలలో పాల్గొనాలన్నారు.అనేక ఉద్యమాలలో కంటే పాదయాత్ర ఎంతో పరిజ్ఞానాన్ని, సమస్యలపై అధ్యయనం చేసే అవకాశాన్ని కలిగించిందన్నారు. మండల కేంద్రాల నుంచి మొదలుకొని ప్రతి గ్రామం కు గ్రామం వరకు సమస్యలు లేని పల్లె లేదు. 12 ఏండ్లుగా రేషన్ కార్డు లేవు, ఇండ్లు లేవు, ఐదేళ్లుగా పెన్షన్ లేదు దీంతో అర్హులైన పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ఆయన తెలిపారు. ఈ పాదయాత్ర ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు పదివేల మందిని కలుసుకోవడం జరిగిందన్నారు. కక్కిరేణి గ్రామంలో ఆసిఫ్ నహర్ కాలపై కోట్లాది రూపాయలు వెచ్చించి వంతెన కట్టిన ప్రజలకు ఉపయోగపడకపోవడం బాధాకరం అన్నారు. ఎన్నారం నుండి రంగమ్మగూడెం వెళ్లే దారిలో వీధుల వాగు వద్ద కల్వర్టు లేకపోవడం వల్ల రంగమ్మగూడెం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విధానం చాలా బాధనిపించిందన్నారు.ం. పాదయాత్ర బృంద నాయకుడు అక్కడినుండే అధికారులకు ఫోన్ చేసిన సందర్భంగా అధికారులు స్పందించి క్షేత్రస్థాయి కొచ్చి పరిశీలించారన్నారు.నీర్నెముల గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకు కు ఏర్పాటుచేసిన ఇనుపమెట్లు తుప్పు పట్టి పూర్తిగా ధ్వంసమయ్యాయన్నారు.ఆ ట్యాంకుకు మూత లేకపోవడం మూలంగా కోతులు ఆ ట్యాంక్ నీటిలోనే స్నానం చేస్తూ మలిన పరుస్తున్నాయన్నారు. ఆ నీరే గ్రామ ప్రజలు వాడు కుంటున్నారన్నారు.అధికారులు విన్నవించిన స్పందించక పోవడంపై ప్రజలు అసహన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య లోపం స్పష్టంగా కనిపించిందన్నారు. మా పాదయాత్ర బృందానికి కార్మికులు రైతులు ప్రజలు అనేక వినతులను అందించడం చూసామని, వాటితో పాటు మేము అధ్యయనం చేసిన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించుకుంటామని ఆ దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఏది ఏమైనా ప్రజల కోసం చేసిన ఈ పాదయాత్రను ప్రజలు బాగా రిసీవ్ చేసుకున్నారని తెలిపారు. పార్టీ బలోపేతానికి ఈ పాదయాత్ర ఎంతగానో దోహదపడుతుందని ఆశాభం వ్యక్తం చేశారు.

దేశాభివృద్ధికి నిచ్చెనలు వేయండి

- వన్‌స్టాప్‌సొల్యూషన్ ఫర్‌యూత్ ఎన్జీవో ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజ్‌కుమార్



నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

యువత వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టి దేశాభివృద్ధికి నిచ్చెనలు వేయాలని వన్‌స్టాప్ సొల్యూషన్‌ఫర్ యూత్ ఎన్జీవో ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చావ రాజకుమార్ తెలిపారు. శనివారం బొమ్మలరామారం మండలంలోని పకీర్‌గూడెం గ్రామంలో సాయంత్రం యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.లీడ్‌టుడే చేంజ్ టుమారోలక్ష్యంతో సంస్థ కొనసాగుతుందని తెలిపారు.అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ యువత దేశాభివృద్ధికి భవిత ,యువతలో ఉన్న కొత్త ఆలోచనలు దేశాభివృద్ధికి సోపానాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు రవి, సంస్థ వైస్‌చైర్మెన్ అంబోజు మల్లేశం, జాయింట్ సెక్రెటరీ యేంపల్ల కొండల్‌రెడ్డి, ట్రెజరీ వెంకట్‌రాజుగౌడ్, జాయింట్ డైరెక్టర్ గాజుల వెంకటేష్‌గౌడ్, శ్రవణ్‌రెడ్డి ,సంపత్‌కుమార్‌గౌడ్, శ్రవణ్‌కుమార్, గీత, రమ,రాగుల ఆదర్శ్, సతీష్, నవీన్, ఆ గ్రామ యువతీ మౌనిక, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు



చౌటుప్పల్‌లో..

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని సిరివెని కుంట గ్రామంలో ఘనంగా ఉగాది వేడుకలను నిర్వహించారు. ఉదయాన్నే ఎక్కువ జామున నాలుగు గంటలకు లేచి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ గ్రామాల్లోని దేవాలయాల వద్ద ఉగాది పచ్చడి తయారు చేసి పంపిణీ చేశారు. అనంతరం నారాయణ మణికంఠ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారు. మండల వ్యాప్తంగా ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు.నాగిరెడ్డిపల్లిలోని రమనేశ్వరం,నమాత్‌పెళ్లిలో పూర్ణగిరి దేవాలయంలో, పగిడిపల్లి పరిధిలో స్వర్ణగిరి దేవాలయంలో, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో, వాడాయి గూడెం గ్రామంలో సురేంద్రపురి పంచముఖ హనుమాన్దీశ్వర ఆలయంలో భక్తులు ఉదయం నుంచి పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో పంచాంగ శ్రవణంతోపాటు ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు సంవత్సరాది నూతన శుభాకాంక్షలు తెలిపారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని చౌటుప్పల్‌తోపాటు, తంగడపల్లి, లింగోజిగూడెం, తాళ్లసింగారం, లింగారెడ్డిగూడెం, లక్కారం గ్రామాల్లోని ప్రజలు ఆదివారం ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయకమిటీ అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం ఆధ్వర్యంలో వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉగాది పచ్చడిని భక్తులకు పంపిణీచేశారు. వేదపండితులు విశ్వవసు నామసంవత్సరం పంచాంగ శ్రావణం చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, ఊదరి శంకర్, శ్యామ్‌సుందర్, ఉప్మాగుల శ్రీను, చింతల ప్రభాకర్‌రెడ్డి, తొర్పునూరి నర్సింహాగౌడ్, ఎల్కరాజు మల్లేశ్, ఆరుట్ల లింగస్వామి, చెవగోని మహేశ్‌గౌడ్, నల్ల గణేశ్, వేద పండితులు సంతోశ్‌శాస్త్రి, మహిళలు పాల్గొన్నారు.

ఉగాది ఉత్సవాలలో హరికిషన్‌కు రాష్ట్ర స్థాయి పురస్కారం



నవతెలంగాణ-రామన్నపేట

పద్మశ్రీ డా. కూరెళ్ళ విఠలాచార్య వ్యవస్థాపక సంస్థ అయిన చౌటుప్పల్‌లోని అక్షర కళా భారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ 31వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సంబురాల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 'నేల తల్లిని కాపాడుదాం... సహజ వనరులను సంరక్షించుదాం' అనే అంశంపై ఏర్పాటు చేసిన పద్య వచన కవితా పోటీలలో రామన్నపేట మండల కేంద్రానికి చెందిన కవి, సామాజిక వేత్త, ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్‌కు పురస్కారం లభించింది.'శ్రీ విశ్వావసులోనైనా...' వచన కవితకు రాష్ట్ర స్థాయిలో చతుర్థ బహుమతి కూడా వరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక విశ్వవిద్యాలయం, బాసర (త్రిబుల్ ఐటీ బాసర) ఉపకులపతి అలిసేరు గోవర్ధన్ చేతుల మీదుగా చతుర్థ బహుమతితో పాటు అభినందన పురస్కారం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో అక్షర కళాభారతి సంస్థ అధ్యక్షులు మోటె సత్తయ్య, ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు, డా.బండారు సుజాతాశేఖర్, కానుగుల వెంకటయ్య, గట్టు రవి తదితరులు పాల్గొన్నారు.



రాచకొండ కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

తెలుగు వారి నూతన సంవత్సరాది ప్రారంభం, ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రజలకు కమిషనర్ సుధీర్‌బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.రంజాన్ పండుగ సందర్భంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కమిషనరేట్ పరిధిలో మతసామరస్యం కోసం అధికారులు పలు జాగ్రత్తలు తీసుకుంటు మన్నారు.ముస్లిములు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్థనల వంటి కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అన్ని ప్రముఖ మసీదుల ప్రాంగణాల్లో వాహనాల నంబర్ ప్లేట్ల చెకింగ్, పత్రాల చెకింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రదేశాల్లో బాంబు తనిఖీ బృందాల ద్వారా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. వారి ఆదేశాల మేరకు ఆదివారం భువనగిరిస్టేషన్ పరిధిలో, యాదగిరిగుట్టపై, వివిధ రద్దీ ప్రదేశాలలో కారు భువనగిరి బృందం, సరూర్‌నగర్ దర్గా, ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్, బాలాపూర్ దర్గా వంటి పలు ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా యాంటీ సబోటేజ్ చెక్‌టీమ్, డాగ్‌తో అధికారులు తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.



కులమతాలకతీతంగా రంజాన్ పండుగ వేడుకలు నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

కులమతాలకు అతీతంగా రంజాన్ పండగ వేడుకలు నిర్వహించుకోవాలని మాజీ ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య అన్నారు. ఆదివారం, యాదగిరిగుట్ట మల్లాపురం మాజీ ఎంపీటీసీ కర్రే విజయ వీరయ్య ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండగ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతిక అని అన్నారు.హిందూ ముస్లిములు ఐకమత్యంతో ఉండాలన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.



శ్రీ ప్రసన్నాంజనేయస్వామి హుండీ లెక్కింపు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఉగాది విశ్వావసు నామసంవత్సరాన్ని దేవాలయకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేకపూజలు చేశారు. దేవాలయ అర్చకులు భాస్కరాచార్యులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం హుండీ లెక్కించారు. రూ.25,536 వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ అధ్యక్షులు మునుకుంట్ల మల్లేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ పాశం సంజయ్‌బాబు, నాయకులు ఆకుల ధర్మయ్య, లందగిరి భీమయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, లందగిరి వెంకటేశం, కానుగు శేఖర్, బస్వారెడ్డి, దుబ్బాక శశిధర్‌రెడ్డి, ఆకాశ్‌రెడ్డి, అరుణ్‌కుమార్, కానుగు సతీశ్, సాయి, నర్సింహ, శంకర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | మార్చి 31, 2025 | www.navatelangana.com



దోసపాటి ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి పట్టణంలోని వేణు గోపాలస్వామి దేవస్థాన నూతన చైర్మెన్‌గా దోసపాటి ప్రసాద్ ఎన్నికైనందుకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదివారం శాలువా కప్పి సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేశారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-అర్వపల్లి

హుజూర్‌నగర్‌లో సీఎం పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ నిర్వహించారు. అరెస్టైన వారిలో మండల మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, అర్వపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కట్టెల మల్లేష్, బీఆర్ఎస్ నాయకులు సుంకరి వెంకన్న, బైరబోయిన సురేష్, మండల అధ్యక్షులు కేలోతు రవీందర్ నాయక్, అంకిరెడ్డి సందీప్, సాయిని లక్ష్మణ్, బింగి సాయి పాల్గొన్నారు.





సేవా దృక్పథంతో శ్రీ కుసుమ హాస్పిటల్ వైద్య సేవలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



లాభాపేక్ష లేకుండా, వ్యాపార దృక్పథం కాకుండా, సేవా దృక్పథంతో ఆలేరు పట్టణ, మండల, పరిసర ప్రాంత ప్రజలకి మేరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు, శ్రీ కుసుమ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, బీ శివప్రసాద్ 'నవ తెలంగాణ'కు ఆదివారం తెలిపారు. ఇటీవల పట్టణంలోని బస్టాండ్ సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద ఆసుపత్రి ప్రారంభించిన నేపథ్యంలో ప్రారంభోత్సవ ఆఫర్ ప్రకటించినట్లు చెప్పారు. 60 ఏండ్లు పైబడిన వృద్ధులకు, గర్భిణీ స్త్రీలకు, వికలాంగులకు, మూడు నెలల పాటు ఉచితంగా ఓపీ చూడబడుతుందన్నారు. అంబులెన్స్ సౌకర్యం కలదన్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు డాక్టర్ సూర్యతేజ, డాక్టర్ రవితేజ, డాక్టర్ అజి జూర్దీన్, డాక్టర్ శశిధర్, డాక్టర్ శ్రీనిజ, డాక్టర్ రాజేందర్ మెరుగైన వైద్య సేవలు అందిస్తారన్నారు. బీపీ, షుగర్, కొలెస్ట్రాల్, చాతినొప్పి, జ్వరం, మలేరియా, డెంగ్యూ వంటి విషజ్వరాలు, ఆస్తమా, కీళ్ల నొప్పులు, అల్సర్, పచ్చకామెర్లు, నరాల సంబంధిత వ్యాధులు, తలనొప్పి, నరాల బలహీనత, వెన్నునొప్పి తదితర వ్యాధులకు చికిత్స అందించబడుతుందని తెలియజేశారు. మండల పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు శ్రీ కుసుమ ఆస్పత్రి అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రకృతి పానీయాలు సేవిద్దాం - కృత్రిమ పానీయాలు మానేద్దాం

- మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

టీఎస్‌యూటీఎఫ్, జన విజ్ఞానవేదిక నల్లగొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నల్లగొండ క్లాక్‌టవర్ సెంటర్‌లో ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ఉగాది షడ్రుచుల నిలయమని ఈ పండుగ నుండి ప్రకృతి పానీయాలు సేవిస్తూ కృత్రిమ పానీయాలు మానుకోవాలి కృత్రిమ పానీయాల వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని సోషల్ మీడియా పెద్దఎత్తున ప్రచారం చేయటం వల్ల జంక్‌ఫుడ్స్ లాంటివి ఎక్కువ వాడుతున్నారని దీనివల్ల ఆరోగ్యాలకు నష్టం జరుగుతుందని చెప్పారు. ఇది ఉగాది నుండి ప్రభుత్వ విద్యారంగ రక్షణ కొరకు ఉపాధ్యాయులందరూ పనిచేయాలని తెలియజేశారు. అడిషనల్ ఎస్పీ రమేష్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక యుటిఎఫ్ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఈ ఉగాది నుండి అందరూ ఆరోగ్యాలు కాపాడుకుంటూ వేసవిలో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులు నర్రా శేఖర్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ జిల్లా కార్యదర్శి నరసింహ, నలపరాజు వెంకన్న, పగిలి సైదులు, మురళయ్య, రవీందర్, ఎర్రనాగుల సైదులు, కె .మధుసూదన్, ఇఫ్తికార్ అలీ, రవీందర్, రమణ, విమల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



వేసవి ఉపశమన కేంద్రం ఏర్పాటు అభినందనీయం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వేసవి ఉపశమన కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కడపర్తిరోడ్డు కూడలిలో ఉగాదిపచ్చడి వితరణ వేసవి ఉపశమన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతకాలంలో ఎటువంటి పోషకాలు లేని విషరసాయనాలతో కూడిన కూల్‌డ్రింక్స్ అలవాటు వల్ల ఆరోగ్యాలు పాడవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో పానకం, నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, షర్బత్, రాగిమాల్టు లాంటి సహజ పానీయాలు తాగమని, కూల్‌డ్రింక్స్‌ను మానేయమని జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల నవీన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు గంగాధరి భద్రయ్య, శంకర్, వంటపాక నగేష్, శ్రీమతి కోకిలబీ పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు చల్లోజు శ్రీనివాస్, విజయలక్ష్మి, సుధాకర్, స్పాన్సర్ అజీమ్, నాయకులు గాజుల సుకన్య, పూజర్ల శంభయ్య, చామల శ్రీనివాస్, మురారి శెట్టి కృష్ణమూర్తి, లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి పాల్గొన్నారు





గ్రూప్- 1లో 61వ ర్యాంక్ సాధించిన సాల్వేరు సాయిచరణ్

- మొత్తం 10 ప్రభుత్వ పోస్టులు సాధించిన సాయిచరణ్

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అత్యున్నత స్థాయి గ్రూపు 1 ఉద్యోగాలకు సంబంధించిన పరీక్ష ఫలితాలు ఆదివారం విడుదల చేశారు. గ్రూప్ వన్ ఫలితాలలో రామన్నపేట పట్టణానికి చెందిన సాల్వేరు సత్యనారాయణ కుమారుడు సాల్వేరుసాయిచరణ్ 61వ (ఎంజడ్ 2)ర్యాంకు సాధించారు. సాయిచరణ్ కేంద్రప్రభుత్వ సంస్థ అయిన ఏసిక్ (కార్మిక రాజ్యబీమా సంస్థ)లో సోషల్ సెక్యూరిటీ ఆఫీసర్ (ఇన్‌స్పెక్టర్)గా ఆరేండ్లుగా పని చేస్తున్నారు. గత అక్టోబర్‌లో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ గెజిటెడ్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు సాధించారు. ప్రస్తుతం గ్రూప్-1 లో 61వ ర్యాంక్ సాధించి రాష్ట్ర అత్యున్నత స్థాయి ఉద్యోగాన్ని సాధించారు. దీనితో మొత్తం 10 ప్రభుత్వ పోస్టులు సాధించిన ఘనత సాల్వేరుసాయిచరణ్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా చరణ్ మిత్రులు, బంధువులు అభినందనలు తెలియజేశారు.





గ్రూప్స్‌లో సత్తా చాటిన హర్షవర్ధన్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇటీవల టీజీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్-1 మెయిన్స్ ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన పూనాటి హర్షవర్ధన్ 525.5మార్కులతో రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంకు సాధించాడు. పట్టణంలోని రాజ్యలక్ష్మి, తిరుపతిరావుల కుమారుడైన హర్షవర్ధన్ పదవ తరగతిలో 568 మార్కులు, ఇంటర్‌లో 972 మార్కులు సాధించాడు. అనంతరం బిట్స్ పిలానీ హైద్రాబాద్ క్యాంపస్‌లో కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసి రూ.2లక్షల వార్షిక వేతనంతో అమెజాన్‌లో ఏడాదిపాటు ఉద్యోగం చేశారు. అనంతరం యుపీఎస్సీ సివిల్‌సర్వీస్ ప్రిపరేషన్‌కు ఢిల్లీ వెళ్లి నాలుగేండ్ల పాటు ప్రయత్నించారు. గత సంవత్సరం తిరిగి హైద్రాబాద్‌కు వచ్చి గ్రూప్-1 పరీక్షకు సన్నద్ధం అయి పరీక్షలో రాసి సత్తాచాటి రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంకు సాధించాడు. తాను ఈ విజయాన్ని మా అమ్మమ్మ, తాతయ్య జంపాల నర్సమాంబ, కొండయ్యకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు.

సత్తాచాటిన జువేరియా

మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డ కాలనీకి చెందిన జువేరియా గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 168వ ర్యాంకుతోపాటు జోన్‌లో 6వ ర్యాంకు సాధించింది. తల్లిదండ్రులు మౌజంఅలీ, అమీనాబీ రెండవ కూతురు జువేరియా కేఎల్ఎన్ కళాశాలలో ఇంటర్‌లో ఎంపీపీ విభాగంలో 989 మార్కులు సాధించింది. రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక మార్కులు సాధించిన జాబితాలో జువేరియా తన స్థానాన్ని నిలుపుకుంది. దీంతో 2022-23 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ.3లక్షల స్కాలర్‌షిప్‌ను అందించింది. ప్రస్తుతం హైద్రాబాద్ కోటి ఉమెన్స్ కళాశాలలో బీఎస్సీ మాథ్స్ పూర్తి చేసింది. వెలువడిన గ్రూప్-1 ఫలితాల్లో 465.5 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా జువేరియా మాట్లాడుతూ తాను గ్రూప్-1కు ఎక్కడా కోచింగ్ తీసుకోకుండా రోజుకు 10 నుంచి 12గంటల వరకు సొంతంగానే ప్రిపేర్ అయ్యాయని, గ్రూప్-1 సాధించడం సంతోషంగా ఉందన్నారు.

ఎమ్మెల్యే మందుల సామేలుకు మంత్రి పదవి ఇవ్వాలి

- కాంగ్రెస్ జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు, దళితుడు, నియోజకవర్గ చరిత్రలోనే. 52 వేల ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించిన ఎమ్మెల్యే మందుల సామేల్‌కి క్యాబినెట్‌లో మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న కాంగ్రెస్ అధిష్టానాన్ని ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. స్థానికుడు నియోజకవర్గంలో సుమారు 24 సంవత్సరాలు తిరిగి ప్రజల కష్టసుఖాలనెరిగిన మనిషిగా అతను నియోజకవర్గం ఏర్పడిన నాటి వరకు ఎవరు సాధించని భారీ మెజార్టీ సాధించినందుకు గుర్తింపుగా అధిష్టానం మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. రాష్ట్ర జనాభాలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు దాదాపు 33 లక్షల పైగా ఉన్నారని జనాభా ప్రాతిపదికపై సామెల్‌కి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలో గడిచిన 13 నెలల కాలంలోనే 1400 కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేసిన ఘనత ఆయనదే అని అన్నారు నియోజకవర్గ అభివృద్ధి కోసం అనునిత్యం అసెంబ్లీలో సమస్యలను లేవనెత్తుతూ నియోజక విద్యవైద్యా, వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందాలని లక్ష్యసాధనతో ఆయన కృషి చేస్తున్నారని అన్నారు అను నిత్యం నియోజకవర్గాన్ని పర్యటిస్తూ పలు ప్రభుత్వ కార్యాలయాన్ని తనిఖీ చేస్తూ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ఉన్నత అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు ఈ ప్రాంతంలో ఉన్న కుల మత రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం అనునిత్యం అసెంబ్లీలో చర్చించడం సామెలకే సాధ్యమని అన్నారు నియోజకవర్గ ంలోని అన్ని గ్రామాలు ప్రాంతాలపై పూర్తి అవగాహన ఉన్న అతనికి మంత్రి పదవి ఇచ్చి రాష్ట్రంతో పాటు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలన్నారు.



సీఎం సభా దృశ్యమాలిక









ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

- కోదాడ పబ్లిక్ క్లబ్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

నవతెలంగాణ-కోదాడటౌన్

శ్రీ విశ్వా వసు నామ సంవత్సరంలో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపి అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కోదాడ పట్టణంలోని స్థానిక పబ్లిక్ క్లబ్‌లో అధ్యక్షులు గాయం పట్టాభిరెడ్డి, సెక్రటరీ బొల్లు రాంబాబుల ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు పంచాంగ పఠనం చేశారు. అనంతరం తెలుగు సంవత్సరాది విశిష్టతను వివరించారు. శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరుగుతుందన్నారు. అనంతరం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాయం, పట్టాభి రెడ్డి, సెక్రటరీ బొల్లు. రాంబాబు, టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి. రామారావు, మేకల. వెంకట్రావు, సిహెచ్ శ్రీనివాసరావు, రావెళ్ళ.సీతారామయ్య, రామిరెడ్డి, వేనేపల్లి. సత్యనారాయణ, కారుమంచి. సత్యనారాయణ, తోట. రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ మేమో పోయినది

నేను అనగా ఇటికాల పల్లవి తండ్రి ప్రసాద్ గ్రామం అలుగునూర్, మండలం నూతనకల్ తేదీ 05-03-2025 న నూతనకల్ నుండి సూర్యాపేట కు ఆటోలో ప్రయాణిస్తుండగా ఇంటర్ మేమో పోయినది ఎవరికైనా దొరికిన లేదా కనబడిన ఈ నెంబర్ 6281434974 కు సమాచారం అందించగలరు.

నవతెలంగాణ
నమ్మకం తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | మార్చి 31, 2025 | www.navatelangana.com

ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలోని స్థానిక అశోక్ నగర్ 23వ వార్డ్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మొహమ్మద్ ఆరిఫ్ ఆధ్వర్యంలో వార్డ్‌లోని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ఆదివారం తోఫా అందచేశారు. ఈ సందర్భంగా ఆరిఫ్ మాట్లాడుతూ వార్డ్ ప్రజలకు సేవా చేయడం చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు. ప్రజా సేవకై తన జీవితం అంకితం అని అన్నారు వార్డ్ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట మొహమ్మద్ రఫీ, ఫెరోజ్, ఆఫ్జల్, మొజ్, రౌఫ్ మున్నా, జుబరే, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం భవనంలో ఆదివారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సర ఉగాది రోజున పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఆయా రాశుల ఆదాయ వ్యయాలు లాభ నష్టాలు క్లుప్తంగా వివరించారు. వ్యవసాయం, పారిశ్రామిక రంగం విద్యా, వైద్యం, యువకులు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, కార్మికుల రాశి ఫలాలను వివరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం కన్వీనర్ భావండ్ల పాండు మాట్లాడుతూ పద్మశాలి లు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలన్నారు. కొత్త సంవత్సరంలో పద్మశాలిలకు మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాపోలు వెంకటేశ్వర్లు అధ్యక్షులు జిల్లా రాంబాబు ప్రధాన కార్యదర్శి రామ ప్రసాద్, మిరియాల కృష్ణయ్య, కోడి జనార్దన్ పాల్గొనగా పంచాంగ శ్రవణము తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

ప్రాపర్టీ ట్యాక్స్‌లు చెల్లించి రాయితీ పొందాలి

- డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తాం
- ఆలేరు పురపాలక సంఘం కమిషనర్ కే.శ్రీనివాస్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పురపాలక సంఘంలో ప్రజలు ప్రాపర్టీ టాక్సు చెల్లించి రాయితీ పొందాలని ఆలేరు పురపాలక సంఘం కమిషనర్ కే.శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం 'నవతెలంగాణ'తో ఆయన మాట్లాడారు. ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ప్రాపర్టీ టాక్స్ ఇంటి పన్నులు, నల్ల పన్నులు, వ్యాపార సముదాయ పన్నులు చెల్లింపు చివరి తేదీ మార్చ్ 31వ తేదీ చివరి రోజు కావడంతో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వడ్డీపై ప్రభుత్వం 90 శాతం రాయితీ ఇస్తుందన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు కట్టడం ద్వారా పట్టణాభివృద్ధి వేగవంతమవుతుందని తెలియజేశారు. ఇప్పటివరకు చెల్లించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



ఎల్ఆర్ఎస్ సైతం మార్చి 31 తేదిలో ముగుస్తుంది అన్నారు. ప్లాట్లు రెగ్యులరైజేషన్ చేసుకోవాలని చెప్పారు. 25శాతం రాయితీ ఉందన్నారు. పండగలు ఉన్నప్పటికీ సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. వేసవి నేపథ్యంలో నీటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. మిషన్ భగీరథ నీటితోపాటు 55 బోర్లు పట్టణంలో రన్నింగ్ లో ఉన్నాయన్నారు. రిపేర్లు, ఇతర సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. మోసలు ఏమైనా ఉన్నప్పుడు ప్రజలు మున్సిపల్ కార్యాలయం సంప్రదించవచ్చన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. తడి, పొడిచెత్తను వేరు చేసి చెత్తబండిలో వేయాలని కోరారు. ఆలేరు పెద్దవాగులో ఆలేరు పట్టణ చెత్తంతా వేస్తున్నారని,శ్రీ కనకదుర్గ ఆలయం నుండి కొలనుపాక రోడ్డు మధ్యలో దుర్గంధం వెదజల్లుతుందని, పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందిగా మారిందని, వెంటనే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని నవతెలంగాణ దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమారస్వామి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా డంపింగ్ యార్డ్ కొరకు తక్షణ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

నా దేశ పౌరసత్వాన్ని రద్దు చేయండి

- రాష్ట్రపతి, గవర్నర్‌ను కోరిన యువకుడు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అవమానించారు. నా పౌరసత్వాన్ని రద్దు చేసి దేశం వెలుపల ఎక్కడైనా వదిలేయండి అని భారత రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్, ప్రధాన కార్యదర్శి, కలెక్టర్‌లకు వినతిపత్రాలు సమర్పించిన యువకుడి ఉదంతం వెలుగులోకి వచ్చింది. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన దాసరాజు శ్రీనివాస్ 11, 14, 122 సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని రాష్ట్ర లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఆ భూమిని సబ్ కలెక్టర్, తహసీల్దార్ ఎంత వరకు చర్యలు తీసుకొన్నారని తెలుసుకునేందుకు మార్చి 1, 2025న సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లగా సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ బయటకు నెట్టించారని ఆ యువకుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. భారత పౌరుడిగా అడిగేందుకు వెళితే ఇలా చేశారని అలాంటి సమయంలో పౌరసత్వం ఉండి లాభం లేదని రద్దు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. హిందూ ధర్మ ప్రకారం ఆత్మహత్య చేసుకోనని పేర్కొన్నారు. 4 పీజీ కోర్సులు, 4 డిగ్రీలు చేసిన తాను పౌరుడిగా అడిగితే సమాధానం ఇవ్వకపోవడం విడ్డూరమని ఆయన అన్నారు.



పోరెల్ల దాసు ఆశయ సాధనకు కృషి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎర్ర జెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ పోరెల్ల దాసు ఆశయ సాధన కోసం నిత్యం కృషి చేస్తామని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కడెం లింగయ్య అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే సెంటర్లో కామ్రేడ్ పోరేల్ల దాసు ఏడవ వర్ధంతిని సీపీఐ(ఎం) తిరుమలగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన కడెం లింగయ్య మాట్లాడుతూ.. సాయుధ తెలంగాణ పోరాట యోధుడు ఎర్రజెండా ముద్దుబిడ్డ, పేద ప్రజల సమస్యల కోసం దొరలు, భూస్వాములకు నాడు వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఎర్రజెండా తమ బుజస్కందాలపై మోస్తూ విరోచితమైన పోరాటాలు నిర్వహించిన నాయకుడు కామ్రేడ్ పోరెల్ల దాసు అని వారు కొనియాడారు. పోరెల్ల దాసు ఆనాడు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి వారి ఆధ్వర్యంలో దున్నేవాడికి భూమి కావాలని, కూలీలకు కూలి పెరగాలని అనేకమంది పేద ప్రజల సమస్యల కోసం అనేక పోరాటాలు నిర్వహించిన నాయకుడు కామ్రేడ్ కోరెల్లా దాసు, ప్రజలు మెచ్చిన మహనీయునిగా, తొండ గ్రామ సర్పంచిగా, తిరుమలగిరి ఎంపీపీగా అనేక పర్యాయాలు ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవలు అందించిన మహనీయుడు పోరిల దాసు వారి ఆశయ కోసం యువత స్పూర్తిగా తీసుకొని పోరాటాలకు సిద్ధం కావలసిందిగా వారు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అతిథిగా సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ఎంఆర్పిఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమయ్య, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, బీసీ సంఘం నాయకులు బ్రహ్మం, సామాజిక నాయకులు కొత్తగట్టు యాదగిరి, సిఐటియు మండల నాయకులు పానగట్టి శీను, ప్రజా ఉద్యమకారులు లక్ష్మయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

సీఎంకి మాట మీద నిలబడే గుణాన్ని ప్రసాదించాలని ప్రార్థనలు

నవతెలంగాణ-కోదాడటౌన్



ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్న ముఖ్యమంత్రికి మాట మీద నిలబడే మంచి గుణాన్ని ప్రసాదించమని భగవంతుణ్ణి కోరుతూ ఆదివారం కోదాడలో తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ప్రార్థనలు చేసారు. ప్రార్థనలకు ముందు కొల్లు విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి మాట మీద నిలబడకుండా తరచూ అబద్ధాలాడు తుండటంతో ఏది నమ్మాల్నో పాలుపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. తాను ఒక మధ్యతరగతి రైతునని ఇప్పటి వరకూ తనకున్న ఒక లక్షా అరవై వేల రూపాయల క్రాఫ్ లోన్ మాఫీ కాలేదని, ఎకరంన్నర సాగు భూమికి రైతు భరోసా రాలేదని వాపోయారు. ముఖ్యమంత్రి మాటలకు వాస్తవ పరిస్థితులకు పొంతన ఉండటం లేదని చెప్పారు. తానొక్కడిదే ఈ పరిస్థితి కాదని నూటికి యాభై మంది రైతుల పరిస్థితి నాకు లాగానే ఉన్నదని చెప్పారు. ఇక ఏదారి కానరాక ముఖ్యమంత్రి ఈరోజు తమకు దగ్గర్లో ఉన్న హుజుర్నగర్ కు వస్తున్నందున చెప్పిన మాట మీద నిలబడే మంచి గుణాన్ని ఇవ్వమని కోరుతూ ముఖ్యమంత్రి హుజుర్నగర్ లో ఉండే రాత్రి 7.30 ని.ల సమయం వరకు ఏకాగ్రతతో భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. భగవంతుడి అనుగ్రహంతో ముఖ్యమంత్రి గుణం మారితే రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా రైతాంగం చాలా సంతోషిస్తుందని తెలిపారు.

సీపీఐ(ఎం) కార్యాలయానికి కాంగ్రెస్ ఫ్లెక్సీ

- సీపీఐ(ఎం) కార్యకర్తల నిరసన

నవతెలంగాణ-మోతె



పార్టీ జిల్లా కార్యదర్శివర్గ మట్టిపల్లి సైదులు

సూర్యాపేట జిల్లా మోతె మండలం రావి పహాడ్ గ్రామంలోని సీపీఐ(ఎం) కార్యాలయానికి ఆదివారం హుజూర్‌నగర్‌లో జరుగుతున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ రావి పహాడ్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ఫ్లెక్సీ కట్టారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి చేరుకొని నిరసన తెలియజేస్తున్న డీవైఎఫ్ఐ మోతె మండల కార్యదర్శి వెలుగు మధుపై కాంగ్రెస్ కార్యకర్త తండు సతీష్ మరికొందరు దాడికి తెగబడ్డట్టు తెలిపారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీని వెంటనే తొలగించాలని సీపీఐ(ఎం) కార్యాలయం ముందు సీపీఐ(ఎం) కార్యకర్తలు నిరసన తెలియజేశారు. దీంతో ఇరుపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యులు సోమగాని మల్లయ్య, గ్రామ కార్యదర్శి ఎర్రబోయిన మల్సూరు మాట్లాడుతూ సీపీఐ(ఎం) కార్యాలయంపై కాంగ్రెస్ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడమే కాకుండా ఇదేమిటని ప్రశ్నించిన కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడ్డారని అన్నారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ పోలీసులు అధికార పార్టీకే వత్తాసు పలుకుతున్నారే తప్ప ఘటన జరిగి రెండు మూడు గంటలు అవుతున్నా పోలీసులు ఘటనా స్థలానికి రాకుండా అధికార పార్టీకి సహకరిస్తున్నారని పేర్కొన్నారు.

సీపీఐ(ఎం) కార్యకర్తలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం:

రావిపాడు గ్రామంలోని సీపీఐ(ఎం) కార్యాలయంపై కాంగ్రెస్ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ఇదేమిటి అని ప్రశ్నించిన కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడడం దుర్మార్గమైన చర్యఅని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మోతె మండలంలో అరాచక శక్తులు పెట్రేగి పోతున్నాయన్నారు. దాడులు సీపీఐ(ఎం) కార్యకర్తలకు కొత్త కాదని అన్నారు. తక్షణమే సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తీసివేయాలని, కార్యకర్తలపై దాడులకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాన్ని చేస్తామని హెచ్చరించారు.



సామరస్యం, శాంతి, సౌభ్రాతత్వం వెల్లివిరియాలి

- ముస్లిములకు రంజాన్ కానుకల పంపిణీ
- డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

సామరస్యం, శాంతి, సౌభ్రాతత్వం వెల్లివిరియాలి, కుల మతాలకతీతంగా రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట, మాజీ సర్పంచ్ బుడిగే గౌతమి నర్సింగరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లింలకు రంజాన్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిములను ఉపవాస దీక్షలు చేస్తూ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు.హిందూ ముస్లిములు ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. మాజీ సర్పంచ్ బుడిగే గౌతమి నర్సింగరావు సుమారు 200 మంది ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలు అందించడం పట్ల అభినందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, సీనియర్ నాయకులు ఒంటేరు సురేష్‌రెడ్డి, ఇమ్మడి రాంరెడ్డి, మాసాయిపేట నాయకులు చొప్పరి మధు, పల్లెపాటి సురేష్, బండి బాలయ్య, కోల రాములు, గిరెడ్డి నరసింహారెడ్డి, గజం అశోక్, సాగర్ల కనకయ్య, ఎండి బురాన్, ఎండి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలోనే చారిత్రాత్మకం



- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హుజూర్ నగర్

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమని రాష్ట్ర సివిల్ సప్లై, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ నేటి వరకు ఇటువంటి పథకం ప్రారంభించబడలేదన్నారు. ఈ పథకం వలన బడుగు బలహీన వర్గాలు అరిజనులు గిరిజనులు కార్మికులు రైతు కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం రూ.10,640 కోట్లు ఖర్చుపెట్టి కిలో రూ.40 చొప్పున కొని తెచ్చి పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం పేదలకు ఉపయోగపడటం లేదని ఆ బియ్యం పది రూపాయలకు ఐదు రూపాయలకు వారు అమ్ముకుంటున్నారని రీసైకిలింగ్ చేస్తున్నారని, పౌల్ట్రీ ఫామ్స్‌కు బీర్ కంపెనీలకు ఆ బియ్యం వెళుతున్నాయన్నారు. దీని వలన ఆ పథకం ఉద్దేశం నెరవేరలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇవ్వాలనే ప్రతిపాదన తాను ఆయన ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తదితరులతో చర్చించి బియ్యం పంపిణీకి ఒప్పుకున్నారన్నారు. బలహీన వర్గాలకు ఇది ఒక అద్భుతమైన పథకం అని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం 90 లక్షల రేషన్ కార్డులు రెండు కోట్ల 80 లక్షల మంది లబ్ధిదారులందరికీ 6 కేజీల బియ్యం ఇస్తామన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. గతంలో తెల్ల రేషన్ కార్డు స్థానంలో మూడు రంగుల రేషన్ కార్డును పంపిణీ చేస్తామన్నారు. హుజూర్నగర్‌లో ఈ పథకం ప్రారంభించడం తన అదృష్టం అన్నారు. అంతకుముందు స్థానిక రామస్వామి గట్టు వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఆదర్శ కాలనీలో నిర్మించిన రెండువేల 160 గృహాలను పరిశీలించారు. తనను ఆరుసార్లు ఎమ్మెల్యేగాను ఒకసారి ఎంపీగా గెలిపించిన హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సభాస్థలికి వచ్చారు అదేవిధంగా హుజూర్నగర్ నియోజకవర్గం అగ్రికల్చర్ కళాశాల మంజూరు చేయాలని అదేవిధంగా కోదాడ నియోజకవర్గంలో జవహర్ నవోదయ పాఠశాలను మంజూరు చేయాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నలమాధ పద్మావతి రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి, రాష్ట్ర టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, ఎంపీలు రఘువీర్‌రెడ్డి, శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సివిల్ సప్లై శాఖ కార్యదర్శి చౌహాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల అనురాధ, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఎస్పీ నరసింహ, పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





మండలంలో చలివేంద్రాల ఏర్పాటు

- చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

వేసవి ఎండల దృష్ట్యా మానవతా దృక్పథంతో ప్రయాణికుల, ప్రజల దాహార్తిని తీర్చాలనే సంకల్పంతో నల్గొండ సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలకేంద్రంలో గాంధీ చౌక్ ,అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద చలివేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడుతూ ప్రయాణికులు వడదెబ్బకు గురికాకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనియమని కొనియాడారు.డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఉమ్మడి మండలంలోని ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు, చలివేంద్ర కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండలకేంద్రంలో గల పార్కులో యువత కోసం వాలీబాల్, సెటిల్‌బ్యాటింగ్ కోర్టులను ఏర్పాటు చేసి సొంతఖర్చుతో క్రీడా సామగ్రిని అందించారు.అనంతరం స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయప్రాంగణంలో వేదపండితుల సమక్షంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పాల్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ తేరా మణిపాల్‌రెడ్డి,మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాప్‌రెడ్డి, తేరా సత్యనారాయణరెడ్డి, ఉమ్మడి మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు నెరమటి సతీష్‌రెడ్డి,ఘణపురం శంకర్,సంకు జానా రెడ్డి బొల్లిగొర్ల కొండలుయాదవ్,వంగాల శ్రీనివాస్‌రెడ్డి,యర్ర ముత్తయ్య,గొర్ల వెంకటయ్య,బొడ్డుపల్లి మహేందర్, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, పాండునాయక్, వీరమల్ల సతీష్,బుయ్య కోటేష్ ముదిరాజ్,పేర్ల లక్ష్మయ్య, పోతేం గోవర్ధన్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.